# హితబోధ

## జిల్లేళ్ళ బాలాజీ



కొండ్రావు మహా కోపిష్టి మనిషి. అయినదానికీ కానిదానికీ చిరాకుపడుతూ కోపంతో చిర్రుబుర్రులాడ్డం అతడి నైజం. ప్రతి చిన్న విషయాన్నీ కొండంతలు చేసి పనివాళ్ళపై విరుచుకుపడ్డం వాళ్ళకూ అనుభవమే!

కానీ...ఎటొచ్చీ ఆ సమయంలో తమపై ఏ తిట్ల ఝడివానో కురిస్తే ఫరవాలేదు కానీ ఏ కాఫీ గ్లాసో, ఏ టిఫిన్ ప్లేటో,ఏ ఫ్లవర్ వాజో పడి తల పగులుతుందేమోనని హడలిపోతుంటారు వాళ్ళు. అందుకే ఆయన ముందుకు రావడానికి జంకి తప్పించుకు తిరుగుతుంటారు పిల్లు ల్లాగా...

ఈ అవగుణం వల్ల కొండ్రావుకు ఇటు తన ఇంట్లోనే కాక అటు బంధువర్గంలోనూ ఆఖరుకు స్నేహితుల దగ్గరా మంచి పేరు లేకుండాపోయింది.

అతడి కోపాన్ని మానుకోమని ఎందరో ఎన్నో రకాలుగా చెప్పి చూశారు. శాంతంగా వుండటం వల్ల అనేక పనులు సానుకూలపడతాయని ఆఖరుకు ఆరోగ్యం కూడా బావుండటమే కాకుండా ఆయుష్షు కూడా పెరుగుతుందని ఎందరు ఎన్ని రకాలుగా చెప్పినా చెప్పినవాళ్ళు వెర్రి వెంగళప్పలయ్యారే కానీ కొండ్రావు మాత్రం ఆవగింజంతైనా మారలేదు.

అతడి కోపానికి ఎక్కువగా బలయ్యే వ్యక్తి అతడి భార్య కనకమాలక్ష్మి. అందుకే భర్త ఇంట్లో వున్నంతసేపూ తలకు హెల్మెట్ తగిలించుకుని తిరుగుతుంటుంది. అయినా మానని అతడి కోపానికి విసిగివేసారిపోయి ఎలాగైనా తన భర్తను మార్చాలని పట్టుదల పెంచుకుంది.

ఓ రోజు ఆమెకో చక్కటి అవకాశం వెతుక్కుంటూ వచ్చింది. అదీ తన భర్త ద్వారానే కావటం ఆమెకు మరింత ఆనందాన్ని కలిగించింది.

"ఏమేవ్! మన బెల్లంకొండ రామ్మూర్తి టూర్ ఏర్పాటు చేశాడట. మనమూ వెళదామటే?" ఆసక్తిగా భార్యను అడిగాడు కొండ్రావు.

"ఏయే ఊళ్ళేంటి?" కుతూహలంగా భర్తను అడిగింది.

"కాశీ, రామేశ్వరం, కంచి, మధుర..."భర్త వరుసగా ఊళ్ళపేర్లు చెప్పుకుపోతుంటే చప్పున ఏదో స్ఫురించింది ఆమెకు.

ఇక మరో ఆలోచన లేకుండా రెండు టిక్కెట్లను బుక్ చేయించింది వెంటనే!

కాశీలో...

గంగానదిలో మునకలేయటానికి జంటగా ఇద్దరూ నదిలోకి నడిచారు.

"ఏమండీ! నిజంగా నేనెంత అదృష్టవంతురాలినండీ...దైవం లాంటి మీరు నాకు భర్తగా దొరకటం నా పూర్వజన్మ సుకృతం...ఈ పవిత్ర గంగానదిలో స్నానం చేస్తూ మనలోని ఏ బలహీనతనైనా విడిచిపెడితే మనకు మంచి జరుగుతుందని, పుణ్యం లభిస్తుందని పెద్దలంటారు. కనుక నాపై కోపం చేసుకోకుండా మీరు మీ ముక్కు మీదుండే ఆ కోపాన్ని ఇక్కడే వదిలేసి శాంత స్వరూపులుగా మారాలని నా కోరిక! కాదనకుండా తీర్చండి...ప్లీజ్!! లేదంటే ఈ కాశీ విశ్వేశ్వరుడే కాదు, ఆ పూరీ జగన్నాథుడు కూడా మిమ్మల్ని క్షమించడండీ క్షమించడు..."అని ఎమోషనల్‌గా భార్య అనేసరికి కొండ్రావు ఇక విధిలేక, తప్పనిసరిగా తన కోపాన్ని గంగలో విడిచిపెట్టి కాశీదీక్ష చేపట్టాడు.

"చూడండీ! ఇక నుంచి మీరు ఎవరి మీదా అనవసరంగా కోప్పడకూడదు. దేన్నీ పనివాళ్ళ నెత్తిమీద పడేసి పగలకొట్టకూడదు...శాంతంగా వుండాలి. తెలిసిందా?" అంటూ చిలిపిగా అతడి ముక్కుపై వాలిన ఈగను చూపుడు వేలితో తోలింది.

అలా తోలటంలో పొరబాటున ఆమె చూపుడు వేలుకు పెంచుకుంటున్న పొడవాటి గోరు అతడి ముక్కుకు తగిలి గీరుకుపోయింది. ఆ బాధ భరించలేక కొండ్రావు తన చేతిలోని మర చెంబును భార్య మీదకు విసిరాడు. అది ముందే ఊహించిన కనకమాలక్ష్మి స్ప్లిట్ సెకెండ్‌లో చప్పున ముందుకు వంగింది. అలా వంగటంతో ఆ మరచెంబు వెళ్ళి కాస్తా ఎదురింటి ఏకాంబరం తలకు తగిలింది. వెంటనే అతడి తల బొప్పి కట్టింది. అతడు తన తలను తడిమి చూసుకుని కుయ్యో మొర్రో అంటూ అరవసాగాడు.

ఏకాంబరానికి ఏదో అయ్యిందని అందరూ కొండ్రావును నానా తిట్లూ తిట్టారు. ఆ తిట్లు తింటూ పళ్ళు పటపట కొరుకుతూ కోపంతో భార్యకేసి చూశాడు కొండ్రావు.

"చూశారా! మీ కోపం ఎంత అనర్థానికి దారి తీసిందో? గంగలో కోపాన్ని విడిచిపెట్టారన్నారు! అంతా ఒట్టిదేనన్నమాట!" అంది బుంగ మూతి పెట్టి.

"అది కాదే, నీ గోరు తగిలి నా ముక్కు ఎంత నొప్పిగా వుందో తెలుసా? చూడు...రక్తం కూడా వస్తోంది!!"

"హన్నన్నా...ఎంత పని జరిగిందీ..."అంటూ తక్షణమే తన పైట చెంగును పరపరమంటూ చింపి అతడి ముక్కుకు కట్టు కట్టింది. ఇదంతా తెలుగు సినిమాలో హీరోయిన్ హీరోకు చేసిన సపర్యలా అనిపించి ముసిముసిగా నవ్వాడు కొండ్రావు.

"మీకెంత కోపం వచ్చినా పరాయివాళ్ళ మాడు పగలకొట్టకుండా శాంతంగా వుండాలి. అప్పుడే మీ కాశీదీక్షకు అర్థం వుంటుంది. తెలిసిందా?" అంది కనకమాలక్ష్మి.

"తెలిసింది" అన్నట్టు బుద్ధిగా తల వూపాడు కొండ్రావు.

యాత్ర నుంచి తిరిగొచ్చాక తన భర్త కోపాన్ని కాశీలో వదిలిపెట్టేశాడని కనుక ఇకపై ఆయనతో ఏ దాపరికం లేకుండా ఫ్రీగా మాట్లాడవచ్చని కాస్త బహిరంగంగానే అనౌన్స్ చేసి ముచ్చటపడింది కనకమాలక్ష్మి.

దానికి తగ్గట్టు ఆ రోజంతా వస్తున్న కోపాన్ని దిగమింగుకుంటూ ఆముదం తాగిన మొహంతో లేని నవ్వును ముఖాన పులుముకుని దర్శనమిచ్చాడు కొండ్రావు.

గుండెల్నిండా ఊపిరి పీల్చుకుని పనివాళ్ళు తమ తల పాగాలు తీసి నడుముకు చుట్టుకుని పనిలోకి దిగారు.

"రంగా! ఈ కాఫీ పట్టుకెళ్ళి అయ్యగారికివ్వు..." అంటూ రంగాతో కాఫీ పంపింది కనకమాలక్ష్మి.

తనకు కాఫీ పట్టదని తెలిసినా వాడు కాఫీ పట్టుకురావడంతో కోపం తన్నుకొచ్చింది కొండ్రావుకు.

"నాకు కాఫీ వద్దు పోరా, దొంగా..."అన్నాడు పళ్ళు పటపట కొరుకుతూ.

తను పదేళ్ళుగా విశ్వాసంగా పని చేస్తున్నా తనను దొంగ అన్నందుకు నొచ్చుకుని వాడు కనకమాలక్ష్మి దగ్గర వాపోయాడు.

"ఆయన అలా అనివుండరులేరా...రంగా అనబోయి దొంగా అని వుంటాడులే, నువ్వేమీ అనుకోకు...ఇదుగో ఈ పూటకు టీతో సర్దుకోమని చెప్పు..."

వాడు మళ్ళీ తిరిగొచ్చి తనను దొంగ అన్నందుకు కోపంతో విసురుగా కాఫీ అందించాడు.


ఆ విసురుకు వేడి వేడి కాఫీ కొండ్రావు మీద పడి ఒళ్ళు కాలింది.

"ఏంట్రా నీ విసురూ, రాస్కెల్!" అంటూ ఉరిమి చూశాడు.

"ఈ పూటకు సర్దుకోమన్నారు..."అతడలా కేర్‌లెస్‌గా అనటంతో కోపం పొంగుకొచ్చింది కొండ్రావుకు.

'ఒళ్ళు కాలి తను బాధపడుతుంటే సర్దుకోమంటుందా?' "ఒరేయ్! నేను కాశీలో నా కోపాన్ని వదిలేశాను గనుక సరిపోయింది. లేకపోయుంటే ఈ వేళ నీ తల పగిలుండేదిరా దొంగ నాయాలా..." అంటూ పరపరమని అతడి చొక్కాను చింపేశాడు కొండ్రావు.

పీలికలైపోయిన చొక్కాతో వాడు వీధినపడి





### షరీన్ క్లిక్ అయ్యేనా?

తమిళంలో వచ్చిన 'తుళ్ళువదు ఇళ్లమై' టీనేజ్ సెక్స్ చిత్రాన్ని తెలుగులో జూనియర్స్ పేరిట రీమేక్ చేస్తున్నారు. ఈ చిత్రంలో నటించిన షరీన్ తమిళనాట క్రేజీ హీరోయిన్‌గా వెలుగుతోంది. షరీన్ తన అందచందాల ప్రదర్శనతో తమిళ సోదరుల మతులుపోగొడుతోంది. తెలుగులో కూడా ఈ అమ్మాయే హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో ఇలాంటి రోల్స్‌కి పరిమితం అయిన హీరోయిన్స్ లేరు కాబట్టి షరీన్ క్లిక్ అయ్యే అవకాశాలు మెండుగా ఉండచ్చని భావిస్తున్నారు.

పరుగందుకున్నాడు.

ఆ మధ్యాహ్నం...

మూడు గంటల ప్రాంతంలో...

మాగన్నుగా నిద్రపోతున్న కొండల్రావు నిద్ర చెడగొడుతూ పదేళ్ళ పక్కింటి కుర్రాడు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలూ-జవాబులూ గడగడ చదవసాగాడు.

సింగినాధం సి.ఎంగా వున్నప్పుడు అతడి పళ్ళు రాలగొట్టిన ఆడమంత్రి ఎవరు?

ఎ)కరాటే కమల బి)బాక్సింగ్ భానుమతి సి)జూడో జానకి డి)రివాల్వర్ రాణి

ఒక ప్రశ్నను రెండేసిసార్లు చదువుతుండడంతో అసహనంగా అటు నుంచి ఇటు తిరిగి పడుకున్నాడు కొండల్రావు.

1999లో పాకిస్తాన్‌లో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్లో పాల్గొన్న తెలుగు సినిమా ఏది?

ఎ)పోరా వెధవా బి)నీ అంతు చూస్తా సి)ఏం బే కూశావ్ డి)మళ్ళీ వస్తారేయ్

ఈ ప్రశ్నల్ని వింటుంటే ఒళ్ళు మండిపోసాగింది కొండల్రావుకు.

ఇంతలో కొండల్రావు మనవడు దినేష్ పక్కింటి కుర్రాడి దగ్గరకు పరుగెత్తుకెళ్ళాడు.

"ఒరేయ్! ఏంట్రా చదువుతున్నావ్?" అడిగాడు దినేష్.

"జి.కె" చెప్పాడు వాడు.

"ఏ పరీక్ష రాయబోతున్నావ్?"

"పరీక్షకు కాదు. అమితాబ్ బచ్చన్ 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌లో పాల్గొందామని..."

ఆ సీరియల్ పేరు పక్కింటి కుర్రాడు అలా అనేసరికి చిర్రెత్తుకొచ్చింది కొండల్రావుకు. అంతే ఠక్కున మంచంపై లేచి కూర్చున్నాడు.

'కాశీలో నా కోపానిన వదిలేశాను గానీ, లేకపోయుంటే వాడి బుర్రను రామకీర్తన వాయించి వుండేవాణ్ణి' గొణుక్కున్నాడు కొండల్రావు.

"అయితే నేనూ సదూకుంటా..." అంటూ దినేష్ పరుగెత్తుకొచ్చి "తాతయ్యా! నేనూ 'టౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌లో పాల్గొంటా. నాకూ ఓ జి.కె. బుక్ కొనివ్వు తాతా" అన్నాడు వాడు.

మళ్ళీ ఆ సీరియల్ పేరు తప్పుగా పలికేసరికి పళ్ళు పటపటకొరుకుతూ మనవడి బట్టలు పరపరమని చింపిపారేశాడు కొండల్రావు.

జి.కె.బుక్ కొనివ్వమన్నందుకే తాతయ్య తన బట్టల్ని చింపేసినందుకు బిత్తరపోయి వాడు ఏడుస్తూ వెళ్ళి కనకమాలక్ష్మికి ఫిర్యాదు చేశాడు.

భర్త చేష్టలకు విసుగెత్తిపోయిన ఆమె విసవిస భర్త దగ్గరకు వచ్చింది.

"ముచ్చటపడి మనవడు ఆ 'కౌన్‌బనేగా బరోడ్‌పతి' ప్రోగ్రామ్‌లో..."

భార్య మాటలు పూర్తి కాక మునుపే కొండల్రావు ఆమె బట్టల్ని చింపబోయి అది అందక, ఆవిడ జుత్తు పీకపోయి అదీ దొరక్క వేగంగా పక్కింటికేసి పరుగులు తీశాడు.

భర్త పక్కింటికెళ్ళి ఏం అఘాయిత్యం చేస్తాడోనని కంగారుగా బయటికొచ్చి చూసింది. ఆ పాటికే కొండల్రావు పక్కింటి కుర్రాడి జి.కె.బుక్‌ని చింపి పోగులు పెడుతున్నాడు. పక్కింటి కుర్రాడు భోరుమని ఏడుస్తూ నేల మీద దొర్లుతున్నాడు.

'రాన్రానూ ఈయన కోపం ఇలా పెరిగిపోతుందేమిట్రా తండ్రోయ్, కాశీ దీక్షకు ముందు కనిపించిన వస్తువుల్ని పగలకొట్టేవాడు. ఇప్పుడు పరాయివాళ్ళ బట్టల్నీ, పుస్తకాల్నీ చింపడాలేమిట్రా నాయనోయ్...' తలపట్టుక్కూర్చుండిపోయింది కనకమాలక్ష్మి.

ఇలా వుండగా ఓ రోజు ఆ వూరికి దిగంబరానంద స్వామీజీ తన శిష్య బృందంతో వచ్చాడు.

అప్పటికే ఆ స్వామీజీ గురించి తెలిసున్న కనకమాలక్ష్మి ఆ రోజు తీరిక చేసుకుని స్వామీజీ ప్రసంగం వినడానికి వెళ్ళింది.

తన మృదుమధురమైన కంఠంతో స్వామీజీ చేసిన ప్రసంగం హితవు పలుకులు అక్కడున్న అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రసంగానంతరం స్వామీజీని కలుసుకుని ఆయన ఆశీర్వాదం పొందాలని ఆయన ఏకాంత మందిరానికి వెళ్ళింది.

తనను వెదుక్కుంటూ ఓ ముగ్ధ తన మందిరానికి రావటం స్వామీజీని ఆశ్చర్యానికి గురి చేసింది.

"నా నుంచి ఏం ఆశించి వచ్చావు బిడ్డా?" గడ్డం సవరించుకుంటూ అడిగాడు దిగంబరానంద స్వామీజీ.

"మీరు నా రెండు కోరికలు తీర్చాలి స్వామీ..."

"ఏమిటో ఆ రెండు కోరికలు?" శాంతంగా అడిగాడు.

"మొదటిది...మీ ఆశీర్వాదం నాకు కావాలి..."

"తప్పకుండా! మరి నీ రెండవ కోరిక ఏంటో?!" ఓ కన్ను మూసి మరో కంటితో చూస్తూ అడిగాడు స్వామీజి.

"రెండవది..." అంటూ నసిగింది కనకమాలక్ష్మి.

"చెప్పు బిడ్డా సందేహమెందుకు?"

"ఓసారి మీరు మా ఇంటికి రావాలి స్వామీ..." అంది కళ్ళు రెపరెపలాడిస్తూ.

"నేను డాక్టర్‌నూ కాను, యాక్టర్‌నూ కాను, మినిస్టర్‌ను అసలే కాను! మరి నన్ను మీ ఇంటికి రమ్మంటావెందుకు బిడ్డా?"

"అందుకు రెండు కారణాలున్నాయి స్వామీ..."

"మళ్ళీ రెండా?" అయోమయంగా అడిగాడు స్వామీజీ.

"అవును స్వామీ! మొదటిది మీరు నా ఆతిథ్యం స్వీకరించేందుకు. రెండవది..." అంటూ మళ్ళీ నసిగింది.

"మళ్ళీ సందేహమెందుకు బిడ్డా! చెప్పు..."

"మీరు మా ఆయనకు హితబోధ చేయాలి స్వామీ..."



## 'లగాన్' గర్ల్

గ్రేసీసింగ్‌కు 'లగాన్' చిత్రంలో అమీర్ ఖాన్‌తో నటించిన తరువాత ఇతర హీరోలు కంటికి ఆనడం లేదట. అమీర్‌ఖాన్ లాంటి టాప్‌స్టార్‌తో నటించిన తరువాత ప్రస్తుతం గ్రేసీ సింగ్ 'అర్‌మాన్' అనే చిత్రంలో అనిల్‌కపూర్‌తో కలిసి నటిస్తోంది. ఈ చిత్రం షూటింగ్ కోసం సరైన సమయానికి రాక హీరో తన కోసం వెయిట్ చేసేలా చేస్తోందట. ఇంతకుముందు తుషార్‌తో కూడా ఇలాగా ప్రవర్తించిన గ్రేసీకి ఇప్పుడు అనిల్‌కపూర్ కూడా తుషార్‌లాగే కనపడుతున్నాడుట. అంటే జీరోలా అన్నమాట.

"ఏం? మీ ఆయన దుర్మార్గుడా?!"

"కాదు స్వామీ! కోపిష్టి మనిషి. ఆయనకెప్పుడూ ముక్కుమీదే ఉంటుంది కోపం. దాంతో ఎప్పుడే ఏం చేస్తాడో అతడికే తెలియకుండా పోతోంది. ఏ క్షణంలో దేన్ని పగలకొడతాడో, ఎవరి తల పగులుతుందో అర్థం కాకుండా పోతోంది. కనుక మీరు కాస్త ఆయన కోపాన్ని తగ్గించి శాంత గుణాన్ని అలవర్చగల్గితే మీ ఫోటో మా టి.వి.పైన పెట్టుకుంటాను స్వామీ..."

టి.వి చూస్తున్నప్పుడల్లా తను వాళ్ళకు కనిపిస్తుంటాడని మహదానందపడిపోయాడు దిగంబరానంద స్వామీజీ.

"అలాగే బిడ్డా! ఎప్పుడు రమ్మంటావో చెబితే, అప్పుడే వస్తాను!"

"ఎప్పుడో ఎందుకు స్వామీ? ఈ సాయంత్రమే రండి!"

"అలాగే బిడ్డా! తప్పకుండా వస్తా...ఆఁ...అన్నట్టు మీ టి.వి ఏ సైజుదో చెబుతావా బిడ్డా?"

"ఎందుకు స్వామీ?" అనుమానంగా అడిగింది.

"నాది ఏ సైజు ఫోటో తెచ్చుకోవాలో తెలియాలిగా!!"

"క్షమించండి స్వామీ! మా ఇంట్లో టి.వి.లేదు!"

"మరి నా ఫోటో టి.వి.పైన పెట్టుకుంటానన్నావుగా?"

"టి.వి కొంటే పెట్టుకుంటాను స్వామీ!" నింపాదిగా అంది.

"అలాగా మంచిది బిడ్డా!" నిరుత్సాహంగా అన్నాడు స్వామీజీ.

"స్వామీ! సాయంత్రం మీరు తప్పకుండా వస్తారుగా?"

"వస్తాను బిడ్డా!" అన్నాడు.

ఆ సాయంత్రం...

కొండ్రావు తనింట్లోకి అడుగు పెట్టేసరికి ఇల్లంతా ధూపంతో నిండిపోయి వుండటం గమనించి చిర్రెత్తుకొచ్చింది అతడికి.

"ఒసేవ్ కనకం! ఏంటే ఈ పొగ? కళ్ళు కనిపించకుండా..." అంటూ కళ్ళు నులుముకుంటూ ఇంట్లోకి అడుగు పెట్టాడు.

అగరు ధూపానికి ఉక్కిరి బిక్కిరై దగ్గు తెరలు ప్రారంభం కావటంతో కోపంతో పళ్ళు పటపట కొరుకుతూ-

"ఎక్కడ చచ్చావే దరిద్రపు పీనుగా!" అంటూ తన చేతి కర్రను కోపంతో లోపలికి విసిరాడు.

అది సరాసరి వెళ్ళి దిగంబరానంద స్వామీజీ తలకు బలంగా తగలటంతో "అబ్బా" అంటూ ఇల్లెగిరిపోయేలా గట్టిగా కేక పెట్టాడు.

తను చేసిన పాలపాయసం ఆయాసంగా, ఆబగా ఆరో గ్లాసు లాగించేస్తున్న స్వామీజీ తల పట్టుకుని భయంభయంగా లేచి దిక్కులు చూడ్డం మొదలెట్టేసరికి కంగారు పడింది కనకమాలక్ష్మి.

ఈలోపు గదిలోకి రానేవచ్చాడు కొండ్రావు.

కాషాయ వస్త్రాలు ధరించి, ఒళ్ళంతా విభూదీ నామాలతో, రుద్రాక్ష మాలలు ధరించి, బారెడు గడ్డంతో స్వామీజీ అచ్చు బూచాడులా కనిపించాడు కొండ్రావు కంటికి.

అంతే! పళ్ళు పటపట కొరుకుతూ-

"ఎవడ్రా నువ్వు?" అని గట్టిగా అరిచాడు.

నిలువు గుడ్లేసుకుని గొంతుకు అడ్డం పడ్డ (పాయసంలోని) సేమియాను నములుతుండటంతో మరింత రెచ్చిపోయాడు కొండ్రావు.


"ఎవరంటే అలా గుడ్ల గూబలా చూస్తావేరా...చెప్పు?" అని స్వామీజీ మెడపై చెయ్యి వెయ్యబోయాడు.

"ఏమండీ! ఆగండాగండి! ఆయనెవరనుకున్నారు?" భర్తకు అడ్డుపడింది కనకమాలక్ష్మి.

"ఎవడైతే నాకేం? అయినా వీడికిక్కడేం పని?!" అన్నాడు కోపంగా.

"ఆయన దిగంబరానంద స్వామీజీ అండి! మిమ్మల్ని దర్శనం చేసుకుని వెళదామని వచ్చాడు..."స్వామీజీకి కన్ను గీటుతూ అంది కనకమాలక్ష్మి.

ఆమె చేష్టలకు ఏదో ఇబ్బందిగా అనిపించింది



స్వామీజీకి.

"నన్నా? ఎందుకూ?!" కూల్ అయ్యాడు కొండ్రావు.

"అదేంటండీ! అలాగంటారు. జీవిత పరమార్థాలను బోధించే ఇలాంటి స్వామీజీలు మనబోటి వాళ్ళను కలవటం సహజమేగా! పైగా అది మన హోదాను పెంచుతుంది కూడా!!"

"అలాగా! బావుంది, బావుంది. అయితే ఆ చాపనిలా పట్టుకురా?" అంటూ భార్యను పురమాయించాడు.

'ఫరవాలేదే! ఈ జీవుడికి కోపతాపాలతో బాటు మంచీ మర్యాద కూడా తెలుసన్న మాట' మనసులో మెచ్చుకున్నాడు స్వామీజీ.

భార్య తెచ్చిన చింకి చాపను నేలమీద పరిచి- "స్వామీ! ఇట్టా కూర్చోండి మీరు!" అని తను సోఫాలో కూర్చున్నాడు కొండ్రావు.

గొంతులో పచ్చి వెలక్కాయ అడ్డం పడ్డట్టు గింజుకుని విధిలేక క్రింద కూర్చున్నాడు స్వామీజీ.

"ఆc...చెప్పండి స్వామీ...అంతా బాగున్నారా?...ఎంతమంది శిష్యులూ?" 'ఎంతమంది పిల్లలు' అన్నంత తేలిగ్గా ప్రశ్నించాడు.

తలను ఓమారు గోక్కొని చిరునవ్వు చిందించాడు స్వామీజీ.

"ఎలా వుంది మీ ఆదాయం? సుమారుగానే వసూలు అవుతోందా?"

ఆదాయం ఏమిటో, వసూలు ఏమిటో? అర్థంగాక గడ్డం సవరించుకుంటూ చప్పున కళ్ళు మూసుకుని ఆలోచనలో పడ్డాడు స్వామీజీ.

ఏమిటితని ధోరణి? ఎందరో లక్షాధికారులు తన ముందు చేతులు కట్టుకుని తాను ఎప్పుడెప్పుడు పెదవి విప్పుతానా అని ఎంతగా ఎదురు చూస్తారు? అటువంటిది ఇతడిలా గలగలా మాట్లాడేస్తుంటే తనిలా మౌనం వహించాల్సిన దుర్గతి పట్టిందేమిటి తనకు? ఇక ఇలా లాభం లేదు. వెంటనే ఇతడికి హితబోధ చేసి వచ్చిన పని ముగించుకుని ఇక్కణ్ణించి వెంటనే వెళ్ళిపోవాలి...అని నిర్ణయించుకుని వీలైనంత ప్రశాంతతను మొహంలోకి తెప్పించుకొని మెల్లగా కళ్ళు తెరిచాడు స్వామీజీ. గొంతు సవరించుకున్నాడు.

"చూడు నాయనా! ఈ ఆదాయ వ్యయాలూ, లాభ నష్టాలూ ఇవే కావు జీవితమంటే! జీవితంలో మనం తెలుసుకోవలసినవి ఇంకా ఎన్నో ఉన్నాయి. మనకు తెలిసిన వాటిపైనే మమకారం పెంచుకోవటం సరికాదు. అసలు మమకారం మనలో ఉండనే రాదు. అరిషడ్వర్గాలైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు మనకు అంతఃశత్రువులు. కనుక వీటిని జయించి మహనీయుడు కావాలి...ఋషిగా మారాలి...".

"స్వామీ! మరి మీరు ఋషి అయ్యారా?" మధ్యలో అడ్డుపడి ప్రశ్నించాడు కొండ్రావు.

"లేదు నాయనా ఆ త్రోవలోనే పయనిస్తున్నాను..."

"అంటే మీరు సైతం ఇంకా అరిషడ్వర్గాలను జయించలేదన్నమాటేగా?!" ఆ మాటలకు గతుక్కుమన్నాడు స్వామీజీ.

"సర్వసంగ పరిత్యాగులమని ఫోజు కొట్టే మీరే పై గుణాలను జిడ్డులాగా పట్టుకుని వదలకుండా వుంటే ఇక సామాన్యులం మేమెంత?పైగా అన్నీ వదిలేస్తే ఇక మనిషికీ మానుకీ తేడా ఏంటి? అయినా నేను అరిషడ్వార్గాలను జయించినవాణ్ణే! ఎలాగంటారా? చెబుతా వినండి...అరిషడ్వర్గాలలో మొదటిది కామం. దాన్ని నేనేనాడో జయించాను కనుకే మా ఆవిడ ఇప్పుడు రుబ్బురోల్లా తయారైంది. లేకుంటే పూచికపుల్లలా వుండేది.

ఇక రెండవది క్రోధం- కోపంతో నేను కేవలం నా ఇంటి వస్తువుల్ని మాత్రమే పగలకొడుతున్నాను. దేశం ఆస్తుల్ని నాశనం చేయటం లేదు. గమనించగలరు.

మూడవది లోభం-లోభి గుణం నాలో లేదు కనుకే నా వ్యాపారాన్ని నా కొడుకులకు అప్పగించి హాయిగా వున్నాను ప్రస్తుతం.

నాల్గవది మోహం-(ముందుకు వంగి స్వామీజీ చెవిలో గుసగుసలాడాడు) ఒకప్పుడు నాకు జ్యోతిలక్ష్మిపై విపరీతమైన మోజు ఉండేది. కానీ ఇప్పుడు (పైకి గట్టిగా) నిజంగా నాకిప్పుడు ఏ స్టార్‌పై కూడా క్రేజు లేదు.

ఇక అయిదవది మదం-కోడి మాంసంలో ఎక్కువ కొవ్వుందని తెలిసి మేక మాంసం లాగించేస్తున్నా. కనుక నాకు మదమెక్కే అవకాశమే లేదు.

ఇక చివరిది మాత్సర్యం- మాత్సర్యం అంటే విరోధమన్న అర్థమే కదూ స్వామీజీ...ఇప్పటి వరకూ నాకు విరోధులెవ్వరూ లేరు. ఇప్పుడే ఒకడు తయారయ్యాడు" అంటూ స్వామీజీని నఖశిఖ పర్యంతమూ ఓ మారు పరిశీలనగా చూశాడు కొండ్రావు.

ఎందుకో గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి స్వామీజీకి.

"ఇవన్నీ వున్న చార్లెస్ శోభరాజ్, బిన్‌లాడెన్, బిల్‌గేట్స్, రేఖ, సద్దాం హుస్సేన్, ముషారఫ్ లాంటి వాళ్ళకు మీ హితవు చాలా అవసరం. అర్థమైందా? లెగు పైకి...ఇంకెప్పుడూ నా ఇంటి గడప తొక్కొద్దు...తొక్కావో నీ రెండు కాళ్ళూ విరిచేసి నిన్ను ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ చేసేస్తా! తెలిసిందా...ఊc...బయటకు పో...పో...బే..." అంటూ కొండ్రావు స్వామిజీని బయటకు గెంటబోయాడు.

దిగంబరానంద స్వామీజీ కోపంతో బుసలు కొడుతూ ఊడిపోతున్న కాషాయ వస్త్రాన్ని సరిగ్గా చుట్టుకోకుండానే పరుగందుకున్నాడు.

"ఇప్పుడు నువ్వు సార్థక నామధేయుడనిపించుకున్నావు..." అంటూ పగలబడి నవ్వుకున్నాడు కొండ్రావు.

'ఇంతకీ తను అతడికి హితబోధ చేసినట్టా? లేక అతడు తనకు చేసినట్టా?' పరిగెడుతూనే తన జుట్టు తనే పీక్కున్నాడు దిగంబరానంద స్వామీజీ.

